



నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 16 ఫిబ్రవరి 2026 - పేజీలు 8




పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము మహాశివరాత్రి పర్వదినమున భక్తులతో కిటకిటలాడినది. శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణ కవచాలంకృత భ్రమరాంబదేవిగా భక్తులను అనుగ్రహించినారు. తెల్లవారుజాము గం.3.00 నుండి భక్తులను దర్శనము అనుమతించారు. ఆలయ ప్రాంగణం అంతా శివనామస్మరణతో మారుమ్రోగింది ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, ధర్మకర్తలమండలి ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ధర్మకర్తలమండలి సభ్యులు అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యముగా క్యూలైనులు ఏర్పాటు చేసి భక్తులకు సకాలములో స్వామి వారి దర్శనము కలిగేలా చర్యలు తీసుకున్నారు. ఉదయం గం.11.00 సమయములో ఆలయ ప్రాంగణము అంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. క్యూలైనులలో భక్తుల సౌకర్యార్థము త్రాగునీరు, పాలు పంపిణీచేశారు. ఆర్యవైశ్యసంఘం, కాకతీయ యూత్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేసినారు. స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు.



# హర హర మహాదేవ




పెదకాకాని మేజర్ న్యూస్: ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అంటూ పెద్ద పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం శివనామ స్మరణతో మారు మోగింది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం తెల్లవారుజాము నుండి ఆలయానికి భక్తులు పోటెత్తారు ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి దక్షిణ భారత కాశిగా పేరుగాంచిన ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటిగా ఉన్న గుంటూరు జిల్లా పెదకాకాని మండలం పెదకాకాని గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు వేలాదిగా చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి ముక్కంటికి రుద్రాభిషేకాలు మొక్కుబడులు అభిషేకాలు దీపారాధనలు నిర్వహించుకున్నారు దీంతో ఆలయానికి మహాశివరాత్రి శోభ సంతరించుకుంది శివరాత్రి పర్వదినమున ఉదయం శ్రీ మల్లేశ్వరస్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకొని పూజ కార్యక్రమములలో పాల్గొన్నారు. పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దంపతులు శ్రీ స్వామి,అమ్మవార్లకు

03 పేజీ

## శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో

# పోటెత్తిన భక్తులు

**ఎమ్మెల్యే యరపతినేని ప్రత్యేక పూజలు**



**మాచవరం, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాచవరం మండలం, మోర్జంపాడు గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు యరపతినేని శ్రీనివాసరావు తన సొంత నిధులతో అన్నదాన కార్యక్రమానికి 10,000 వాటర్ బాటిల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బలి గుంచల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రి మిషన్ కార్పొరేషన్

03

## నేడు కలెక్టరేట్‌లో

# పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్

- పి.జి.ఆర్.ఎస్ అర్జీ స్థితిని 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు
- "మీకోసం" వెబ్ సైట్ లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్), రెవెన్యూ క్లినిక్ లను సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ లను ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న

03

## కోటప్పకొండలో ఘనంగా ప్రారంభమైన

# శివరాత్రి వేడుకలు



- స్వామివారి తొలి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ
- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శాసనసభ్యులు చదరవాడ అరవింద్ బాబు

మిగతా 3లో

# ప్రజలందరిపై పరమ శివుడి అనుగ్రహం

## – కోటప్పకొండలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలందరిపై పరమశివుడి అనుగ్రహం మెండుగా ఉండాలన్న ఆకాంక్షను శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యక్తం చేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లాలోని కోటప్పకొండలో వెలసిన త్రికోటేశ్వర స్వామిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పరమ శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, రెండు రాష్ట్రాలలోని తెలుగు ప్రజలకు ముందుగా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. పరమ శివుడి లింగోద్భవానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ పరమభక్తికి నిదర్శనమని, మహా శివరాత్రి సందర్భంగా భక్తులు ఆచరించే ఉపవాసం, జాగరణ నిష్టా గరిష్టతను చాటుతాయని ఆయన వ్యాఖ్యానించారు. మహా శివరాత్రి పర్వదినాన ఉపవాసం, జాగరణ చేసే భక్తులు.. భక్తి శ్రద్ధలతో శివార్చన, పండగ జరుపుకోవాలని అభిలషించారు. ఆయన వెంట కోటప్పకొండ వెళ్ళిన వారిలో బార్ కౌన్సిల్ మెంబర్ బ్రహ్మా రెడ్డి, మంత్రి మహానంది, పరసా కృష్ణారావు తదితరులు ఉన్నారు.

# భారత సైన్యంలో నియామకాలకు ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తుల స్వీకరణ

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** భారత సైన్యంలో నియామకాలు సంబంధించి 2027 నియామక సంవత్సరానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్, గుంటూరు డైరెక్టర్ కల్నల్ రాజత్ సువర్ణ తెలిపారు. అభ్యర్థులు వివిధ విభాగాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.నియామక ప్రక్రియ వివరాలను వెల్లడిస్తూ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అగ్నివీర్ వివిధ విభాగాలలో అవివాహిత యువత నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ 13 ఫిబ్రవరి 2026న www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో విడుదలైంది. గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు, ఎస్పీఎస్ నెల్లూరు, అనంతపురం, వైఎస్సార్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, మార్కాపురం, 14 జిల్లాలకు చెందిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. నియామకాలు అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (10వ తరగతి ఉత్తీర్ణులు), అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (8వ తరగతి ఉత్తీర్ణులు) విభాగాల్లో జరుగుతాయి. అర్హత ఆధారంగా అభ్యర్థులు ఏ రెండు విభాగాలకు అయినా దరఖాస్తు చేసుకోవచ్చు. అన్ని విభాగాలకు గరిష్ట వయోపరిమితిని 21 సంవత్సరాల నుంచి 22 సంవత్సరాలకు పెంచారు. అభ్యర్థులకు ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (సీఈఈ) తెలుగు సహా 13 భాషల్లో నిర్వహించడం జరుగుతుంది. ఐటీఐ, డిప్లొమా, ఎన్సీసీ అర్హతలు కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఇవ్వడం జరుగుతుంది. అభ్యర్థులు తప్పనిసరిగా www.joinindianarmy.nic.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి. దరఖాస్తుల స్వీకరణకు గడువు 02 ఏప్రిల్ 2026 వరకు ఉంటుంది. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ పరీక్షలు 01 జూన్ 2026 నుంచి 15 జూన్ 2026 మధ్య నిర్వహించుటకు తాత్కాలికంగా నిర్ణయించడం జరిగింది. అభ్యర్థులు తాజా సమాచారం కోసం నిరంతరం వెబ్‌సైట్‌ను పరిశీలించాలని, నమోదు చేసిన ఈమెయిల్ ఐడీలను తనిఖీ చేస్తూ ఉండాలని సూచించారు. నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుందని తెలిపారు. మధ్యవర్తులు లేదా మోసగాళ్ల మాటలు నమ్మకూడదని హెచ్చరించారు. కష్టపడి సన్నద్ధం కావడం ద్వారానే ప్రతిభ ఆధారంగా ఎంపిక సాధ్యమని తెలిపారు. దేశ సేవకు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కల్నల్ రాజత్ సువర్ణ పిలుపునిచ్చారు.

# మహా శివరాత్రి పురస్కరించుకొని పాత శివాలయంలో అన్నప్రసాద వితరణ

**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక గంగానమ్మపేటలోని పాత శివాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వ్యాపారవేత్త ఆర్యవైశ్య ప్రముఖులు భాస్కరుని శ్రీనివాసరావు అన్నప్రసాద వితరణ చేశారు. గత కొన్నేళ్లుగా ఆయన శివరాత్రిని పురస్కరించుకుని అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం పాత శివాలయం ప్రాంగణంలోని మండపం వద్ద తొమ్మిది వేల మందికి నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి భాస్కరుని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఏడాది నిర్వహించిన అన్నప్రసాద వితరణకు ఆర్యవైశ్యుల సహకారం ఉందన్నారు. కొల్ల గురునాథ గుప్తా, నంబూరు నరేంద్ర, చెక్క చంద్రమోహన్, నూకల ఆదిత్య, మద్దాలి శేషాచలం, తొమ్మండ్రు మణిదీప్, ఆతుకూరి పూర్ణచంద్రరావు, వంకదారుశివ సుధాకర్ లు సహకరించినట్లు భాస్కరుని శ్రీనివాసరావు చెప్పారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు అన్నా బత్తుని శివకుమార్ పరిశీలించారు. శివకుమార్ మాట్లాడుతూ మహా శివరాత్రి రోజున భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం ఎంతో పుణ్యకార్యం అన్నారు. వేల మందికి అన్నప్రసాద వితరణ చేసిన నిర్వాహకులను అభినందిస్తున్నట్లు చెప్పారు. ఆ పరమశివుని ఆశీస్సులు అందరికీ ఉండాలని అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆ కార్యక్రమంలో దేసు శ్రీనివాసరావు, కటారి హరీష్, న్యాయవాది గుంటూరు కృష్ణ తదితరులు ఉన్నారు.





# కోటప్ప కొండ దిగువన రోడ్డు భద్రత అవగాహన స్టాల్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కృత్రిక శుక్ల

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి సందర్భంగా పల్నాడు జిల్లా కోటప్ప కొండ తిరునాళ్ళ సందర్భంగా కొండ దిగువన వివిధ ప్రభుత్వ స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ కృత్రిక శుక్ల ప్రారం భించారు వాటిలో పల్నాడు జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులు ఆర్ కనకదుర్గ పద్మజ ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన స్టాల్ ద్వారా భక్తులకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకో వలసిన జాగ్రత్తలు గురించి వివరించడానికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క స్టాల్ లో రోడ్డు ప్రమాదం జరిగిన సమయం లో గాయపడిన వారికి సహాయం చేయడం, డ్రైవర్లు ఫస్ట్ ఎయిడ్ గురించి తెలుసుకోవాలి అనే ఉద్దేశ్యం తో సి. పి. ఆర్ పై అవగాహన, రిఫ్లెక్టర్స్ వాటి అవశ్యకత గురించి ముఖ్యముగా ఆడియో ద్వారా రోడ్డు భద్రతా అంశాలు వినిపించటం జరిగింది.

# పాత శివాలయములో ప్రత్యేకవైద్య శిబిరం



**తెనాలి, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పండుగన పురస్కరించుకొని తెనాలి గంగానమ్మపేటలో వేంచేసి ఉన్న శ్రీపర్వతవర్ధిని సమేత రామేశ్వరస్వామి దేవాలయములో ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు. గంగానమ్మపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిమిత్తం వచ్చు భక్తుల సౌకర్యార్థం ప్రథమ చికిత్స కేంద్రమును ఏర్పాటు చేసి ఉచితముగా మందులను పంపిణీ చేశారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారిణి వంగిపురపు వెంకటరమణ కుమారి పర్యవేక్షణలో వైద్య శిబిరము నిర్వహించినట్టు తెలియజేశారు. వైద్య శిబిరంలో పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి , ఏఎన్ఎమ్ లు ఆశా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# బుగ్గ మల్లయ్యకు ప్రత్యేక పూజలు

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో కొలువుదీరిన శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ బుగ్గ మల్లయ్య స్వామి వారికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వేదపండితుల వేదాశీర్వచనాలను స్వీకరించి, తీర్థ ప్రసాదాలను గ్రహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు శోభారాణిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

# కన్నుల పండువగా శివరాత్రి ఉత్సవాలు

తెనాలి, మేజర్ న్యూస్ : తెనాలి ఆర్యవైశ్య అపరకర్మశాలలో మహా శివరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కమీటీ అధ్యక్షులు పొన్నూరు శ్యామలరావు ఆధ్వర్యంలో ఆదివారం శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా 11 మంది దంపతులతో మహా రుద్రాభిషేకం నిర్వహించినట్లు అధ్యక్షులు శ్యామలరావు తెలిపారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ సభ్యులు మద్దాళి శేషాచలం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని శివుడికి పాలాభిషేకం చేశారు. గత 10 ఏళ్లుగా ఆర్యవైశ్య అపరికర్మశాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రతియేటా 250 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం హర్షణీయమని శేషాచలం ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కమిటీ సెక్రటరీ తూనుగుంట్ల సుబ్బారావు, కోశాధికారి గుండా రామకోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గ్రంధి చంద్రమౌళీశ్వర రావు, మెంబర్లు అచ్యుత సాంబశివరావు, కొల్లా గురునాధ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# హర హర మహాదేవ







మొదటి పేజీ తరువాయి

పట్టువస్త్రాలు సమర్పించినారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దంపతులు, రాష్ట్ర వ్యవసాయశాఖమాత్యులు కింజరపు అచ్చెంనాయుడు దంపతులు, కురుపాం శాసనసభ్యులు జగదీశ్వరీ, హైకోర్టు న్యాయమూర్తి రవీంద్రబాబు, గుంటూరు 5వ నెంబరు జిల్లా జడ్? నీలిమ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకొని పూజ కార్యక్రమములో పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు, వేదపండితులు వేద ఆశీర్వచనము చేయగా ఆలయ అధికారులు, స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి చిత్రపటము, ప్రసాదాలు అందజేసినారు. శివరాత్రి పర్వదినమున రాత్రి 11.00 లకు లింగోద్భవకాలమున స్వామ వారికి ఏకాదశ ద్రవ్యములతో రుద్రాభిషేకము జరిగింది. గం.12.00 లకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2.00 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి కళ్యాణము అత్యంత వైభోపేతముగా జరిగింది. ఆలయ పునః నిర్మాణ దాతలు కొల్లిపర వంశీకులు వారిచే అమ్మవారికి పట్టు వస్త్రములు ముత్యాల తలంబ్రాలు సమర్పించారని ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, సభ్యులు తెలిపారు. సోమవారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారములో భక్తులను అనుగ్రహించెదరని తెలిపినారు. మంగళవారము సావ 4.00 లకు శ్రీ స్వామి వారి శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య రథోత్సవము పంచ వాద్యములు, విశేష వేషధారణలతో విద్యుత్ దీపాలతో అత్యంత వైభవముగా జరుగునని తెలిపినారు అలాగే బుధవారము మధ్యాహ్నం గం.4.00 నుండి శ్రీభ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము అత్యంత వైభవోపేతముగా వివిధ శాఖల సహకారముతో నిర్వహించబడునని అధిక సంఖ్యలో భక్తులు తెప్పొత్సములో పాల్గోన్ని జయప్రదం చేయవలసినదిగా ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు

## శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే యరపతినేని పూజ

మొదటి పేజీ తరువాయి



డైరెక్టర్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ యామని రామారావు, ఎంపీడీవో విష్ణు చిరంజీవి, డిప్యూటీ ఎంపీడీవో వైపిఎ ప్రసాద్, సర్పంచులు ఎల్. శివ పార్వతి సాంబశివరావు, గుదే రామారావు, పి, నరసింహారావు, యాలగాల నరసింహారావు, ఆర్యవైశ్య సీనియర్ నాయకులు సిహెచ్ నరసింహారావు, టిఎన్ఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు గడిపూడి శ్రీకాంత్, గుర్రం రామారావు, యారసి నరేంద్ర, దున్నా చెన్నయ్య చౌదరి, జక్కా వాసు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి ఒంటరి హనుమంతరావు, బడుగులు శ్రీను నల్లబోతుల శ్రీను, మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు తుళ్ళి బిల్లి రాధాకృష్ణ, ఆలయ ధర్మకర్తలు మండాది వంశస్థులు, చింతల శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు పాశం రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రాజు,గాడ్పర్తి నరసింహారావు, దివ్యాంగుల నియోజకవర్గ నాయకులు వెంకటేశ్వర్లు, సదా శివ, బి అంజయ్య, ఆనందరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్

మొదటి పేజీ తరువాయి

వివిధ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందిం చేందుకు జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. రెవిన్యూ క్లినిక్ లలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, గుంటూరు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారులు గ్రామ స్థాయి రికార్డులతో హాజరు అవుతారని తెలిపారు. మండలాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అర్జీలను నేరుగా స్వీకరించి నమోదు చేయడంతో పాటు, సమస్యల స్వరూ పాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అప్పటికప్పుడే పరిష్కారం చేయలేని సమస్యలను వారం రోజులలో పరిష్కారం చేయుటకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను డివిజనల్, మండల రెవిన్యూ అధికారులు సమర్పిస్తామని వివరించారు.

### రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్‌లు...

రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. మొదటి కౌంటర్లో కొత్త డి పట్టా మంజూరు, డి పట్టాదారుని పేరు రెవెన్యూ రికార్డులలో నమోదు చేయుట, ప్రభుత్వ, ప్రైవేటు భూముల ఆక్రమణ, నిషేధిత భూములు 22 (ఏ) నుండి తొలగించుట, కొత్త ఇండ్ల స్థలము పట్టాకు అర్జీలు సమర్పించవచ్చని అన్నారు. రెండవ కౌంటర్లో భూ సేకరణ సమస్యలు, సి.ఆర్.డి.ఏ సమస్యలు, అర్బన్ ల్యాండ్ సీలింగ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిహారం, పౌర సరఫరాలకు సంబంధించిన అంశాలు, ఎఫ్ఎంసి, కులం, పుట్టిన తేదీ, మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర సర్టిఫికెట్లకు, మీ సేవకు సంబంధించినవి తీసుకోవడం జరుగుతుందన్నారు. మూడవ కౌంటర్లో సుమోటో సవరణలు, ప్రైవేటు భూముల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయుట, కొరిలేషన్ సవరణలు, ఆర్ఓఆర్ సమస్యలు, సివిల్ తగాదాలు, భూమి మార్పిడి – వ్యవసాయం నుండి వ్యవసాయేతర అంశాలు సమర్పించాలన్నారు. నాలుగవ కౌంటర్లో రీసర్వే సమస్యలు, సర్వే సబ్ డివిజన్ మరియు ఎఫ్ లైన్ హద్దులకు, ఇతర సర్వే సమస్యలకు సంబంధించిన అంశాలు సమర్పించాలని తెలిపారు.

### మీకోసం వెబ్ సైట్ లో ఆర్జీలు సమర్పించవచ్చు...

ప్రజలు తమ సమస్యలను మీకోసం వెబ్ సైట్ లోను అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు.

# కోటప్పకొండలో ఘనంగా ప్రారంభమైన శివరాత్రి వేడుకలు

మొదటి పేజీ తరువాయి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటప్పకొండ లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమ య్యాయి. అర్ధరాత్రి వేళ భక్తి వాతావర ణంలో, శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో బిందె తీర్థంతో తొలిపూజ నిర్వహించారు. వేద మంత్రోచ్చా రణల మధ్య జరిగిన ఈ తొలిపూజకు దేవస్థాన అధికారు లు, అర్చకులు హాజరయ్యారు. తొలిపూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామ స్మరణతో త్రికూటాద్రి గిరులు మార్మోగాయి. తొలిపూజ అనంతరం సాధారణ భక్తులకు స్వామివారి దర్శనానికి అనుమతి ఇవ్వగా, తెల్లవారుజాము నుంచే భారీగా తరలి వచ్చిన భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యే అరవింద్ బాబు వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు జిల్లా కలెక్టర్ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరవింద బాబు, తో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కోటప్పకొండ శివరాత్రి జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తారని, అవసరమైన సౌకర్యాలన్నీ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. రాష్ట్ర హోం మంత్రి మాట్లాడుతూ భక్తుల భద్రతకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జాతర రోజుల్లో ట్రాఫిక్, తాగునీరు, విద్యుత్, వైద్య శిబిరాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, కోటప్పకొండ జాతర రాష్ట్రంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలలో ఒకటిగా నిలుస్తుం దని అన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి లక్ష 70 వేలమంది స్వామివారిని దర్శించుకున్నారని అన్నారు. భక్తులు శాంతి, భద్రతల నడుమ స్వామి వారి దర్శనం చేసుకోవాలని కోరారు. రంగు రగుల విద్యుత్ ప్రభల సంబరాలు అంటే కోటప్పకొండ తిరునాళ్లకు మారుపేరు ప్రభల పండుగ. ప్రతి ఏడాది



శివరాత్రి త్రికోటేశ్వరస్వామికి మొక్కులు తీర్చేందుకు చిన్నా పెద్దా ప్రభలను తీసుకువస్తారు. ప్రాంతమంతా విద్యుత్ కాంతులతో వెలిగిపోతుంది. ఈ సంవత్స రం 23 విద్యుత్ ప్రభలు రావడం విశేషం. విద్యుత్ ప్రభల ప్రదర్శన కోటప్పకొండ తిరుణాల యొక్క ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు మరియు వివిధ వ్యాపార స్టాళ్లు ఏర్పాటు చేశారు. ప్రభల తరలింపు, భక్తులు కొండకు వచ్చే విధంగా ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రణాళికను రూపొందించామన్నారు. పమిడిమర్రు రోడ్డు మీదగా వాహనాల వెళ్లే విధంగా వన్‌వేను అమలు చేయాలని నిర్ణయించామన్నారు. కొండకు ఉన్న ఆరు రహదారులలో ట్రాఫిక్ స్తంభించకుండా ముందస్తు చర్యలు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా, చోరీలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

**చెన్న మల్లిఖార్జున స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన టిటిడి బోర్డు మెంబర్ జంగా కుటుంబ సభ్యులు**

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తో పాటు పట్టణం లోని శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలం లోని అన్ని శైవ క్షేత్రాల్లో మహా శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై అభిషేకాలు, పూజలు నిర్వహించారు. గామాలపాడు గ్రామం లో 11వ శతాబ్దంలో నాయకురాలు నాగమ్మ నిర్మించిన మహా శైవ క్షేత్రం చెన్న మల్లిఖార్జున స్వామి ఆలయం లో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి శివలింగానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో శివభక్తులు పాల్గొని ఆలయం లో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు . అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధేవిదంగా మండలం లో పేరుగాంచిన సారంగపల్లి అగ్రహారం కొండపై వేంచేసియున్న శ్రీ సారంగధరేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు బారులు తీరారు. ఉదయం 6 గంటల నుండే భక్తులు స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇంకా



శివలింగానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న జంగా కుటుంబ సభ్యులు

దాచేపల్లి, మన్సుర్షాపేట పేట శివాలయాల్లో మహా శివరాత్రి సందర్భంగా భక్తులు స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సందర్భంగా జాగరణ చేసే భక్తుల కోసం గామాలపాడు నాయకురాలు నాగమ్మ శైవ క్షేత్రం చెన్న మల్లిఖార్జున స్వామి ఆలయం తో పాటు సారంగధరేశ్వర స్వామి ఆలయం లో కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సారంగధరేశ్వర స్వామి ఆలయం లో పూజారి జానపాటి సీతారామ శర్మ పూజలు నిర్వహించారు.



## సత్రశాల మల్లన్న సేవలో బ్రహ్మన్న

**సతీసమేతంగా ప్రత్యేక పూజలు**

**రెంటచింటల మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని సత్రశాలలో కొలువురిన శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారిని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆయన సతీమణి శోభారాణి దర్శించుకున్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, గర్భాలయంలో కొలువుదీరిన స్వామి వారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేసి, ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలలో యువత భాగస్వామ్యం అవ్వాలి

**– టి. అరుణ్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త, సేవాతత్పరులు**



**గుంటూరు, మేజర్ న్యూస్:** నేటి సమాజంలో నెలకొని ఉన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపెట్టాల్సింది యువతేనని, సాంకేతిక పరిజ్ఞానాన్ని, సామాజిక మాధ్యమాలను సేవా కార్యక్రమాల పరిధిని విస్తృత పరిచేందుకు వినియోగిస్తే సత్ఫలితాలను సాధించగలమని ప్రముఖ వ్యాపారవేత్త, సేవాతత్పరులు టి. అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీన జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన సేవా సంస్థలు, విద్యార్థి సంఘాల ఆత్మీయ కలయిక కార్యక్రమానికి జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన టి. అరుణ్ కుమార్ ప్రసంగిస్తూ మహాశివరాత్రి పర్వదినాన దైవాంశ సంభూతులైన సేవామూర్తులందరినీ ఒకే వేదికపై కలవడం ఆనందదాయకమని తెలిపారు. నేటి సమాజంలో దాతృత్వం గలవారికి కొదవలేదని, విరాళాలు ఎక్కడ ఇవ్వాలి, ఎవరికి ఇవ్వాలి అనే దానిపై అస్పష్టత నెలకొని ఉందని, సమాజంలో గల అవసరాలు, దాతల మధ్య స్వచ్ఛంద సేవా సంస్థలు అనుసంధానకర్తలుగా వ్యవహరించాలని పేర్కొన్నారు. తమ మిత్ర బృందంతో కలిసి నగరంలో సేవా కార్యక్రమాలను చేపడుతున్న సంస్థలకు తోడ్పాటును అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రముఖ వైద్యులు, బిపి మండల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ అన్ని మతాలు, అన్ని ఇజాలు చెబుతున్నది సర్వేజనా సుఖినోభవంతు అని, కుల మతాలకతీతంగా నగరములోని సేవా సంస్థలన్నీ కలిసి పనిచేయడం ప్రశంసనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో ఒక్కో సంస్థ ఒక్కో రంగంలో కృషి చేస్తుందని, ఇలా నిస్వార్ధంగా సేవ చేస్తున్న వాళ్లకు ఆర్థిక ఇబ్బందులు రాకుండా దాతలు సహకరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పనిచేస్తున్న సేవా సంస్థలన్నింటినీ ఏకత్రాటి పైకి తీసుకొచ్చి సేవల పరిధిని విస్తృతపరిచేలా కృషి జరుపుతున్నట్టు తెలిపారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు టి. ధనుంజయ రెడ్డి, మానవత చైర్మన్ పావులూరి రమేష్, నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు పఠాన్ అల్లాబక్షు, స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్ నేత కె. యశ్వంత్, అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెన్నా పోతురాజు, రుద్ర చారిటబుల్ ట్రస్ట్ సుభాని, కార్మల్ సేవా సదన్ కె. వీర శేఖర్, కె.బి.ఆర్ ఫౌండేషన్ కె. బాలరాజు, అభినందన ఫౌండేషన్ కె. నిర్మల్ కుమార్, కళాభారతి అంధుల పాఠశాల కె. రవీంద్ర రెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి తదితర సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు.

## కర్పూరపు పౌండేషన్ 10 వేల భక్తులకు ప్రసాదం పంపిణీ



**మాచవరం, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని మోర్జంపాడు లోని బుగ్గ మల్లయ్య సన్నిధానానికి వివిధ జిల్లాల నుండే కాకుండా పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా వస్తున్న భక్తులు కు సౌకర్యార్థం కర్పూరపు ఫౌండేషన్ అధ్యక్షుడు కర్పూరపు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను దేవస్థాన ధర్మకర్తలు మందాది హరినాథ్ బాబు, శ్రీరామ్ మూర్తి,వుడతా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై స్టాల్స్ ను ప్రారంభించడం జరిగింది ఈ స్టాల్స్ లో కేసరి,గుగ్గిళ్ళు మరియు ద్రాక్ష,,లెమన్, ఆరంజ్ జ్యూస్ లను అందచేయడం జరిగింది ఈ సందర్భంగా కర్పూరపు వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దర్శనం కోసం వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.రమణ,దాసరి నాగరాజు,సనత్ కుమార్, ముతాల శ్రీను, మైలా నరసింహారావు, తాత రమేష్, కాటూరి చిన్ని, ఫౌండేషన్ వాలేంటిర్లు, దేవస్థాన కమిటీ సభ్యులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగన్ హయాంలోనే గిరిజనులకు మేలు

**– ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి**
**– సేవాలాల్ జయంతి సందర్భంగా పాంఖడి, వీరణ ధరించిన అప్పిరెడ్డి**

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** గిరిజనుల సంక్షేమం కోసం మహోన్నతుడైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని అంకితం చేస్తే... మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు తన హయాంలో చిత్తశుద్ధితో కృషి చేశారని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనియాడారు. రాష్ట్ర చరిత్రలోనే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తర్వాత గిరిజనులకు మేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ చరిత్ర సృష్టించారని తెలిపారు. సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతిని పురస్కరించుకుని నంగారా భేరీ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రామావత్ కృష్ణా నాయక్ నేతృత్వంలో పలువురు ఆదివారం చంద్రమోళినగర్‌లోని నివాసంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు తమ సాంప్రదాయబద్ధమైన పాంఖడి, వీరణ ధరింపజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ముందుగా సంత్ శ్రీ సేవాలాల్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. తర్వాత యావత్ గిరిజన లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సమాజ సేవే ఉన్నతమైన ధర్మమని చాటి చెప్పిన ఆ మహనీయుడి ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని ప్రస్తుతించారు. వైయస్ జగన్ పాలనలోనే గిరిజనులకు



ఆర్థికంగా, రాజకీయంగా మేలు జరిగిందని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వివరించారు. ఆయన మళ్లీ సీఎం అయితేనే మరింత అభివృద్ధి జరుగుతుందన్న వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని కోరారు. గత ఐదేళ్ల పాలనలో గిరిజినులను ఆర్థికంగా సామాజికంగా ఆయన అండగా నిలబడిన నిజాన్ని దృష్టిలో ఉంచుకుని గిరిజనులంతా ఏకతాటిపైకి వచ్చి వైయస్ జగన్‌ను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసే వరకు అవిశ్రాంతంగా కృషి చేయాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంగారా భేరీ సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవసోత్ చంద్రానాయక్, జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్, యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్త జనసంద్రంగా మారిన శివాలయాలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో మహా శివరాత్రి సందర్భంగా వివిధ గ్రామాల్లో ఆదివారం శివాలయాల్లో మాచవరం చెన్నాయపాలెం లో అడవిలో స్వయంభువుగా వెలసిన నాగేంద్ర స్వామి కి వేమవరం లో గోవిందాంభ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు పిన్నేల్లి క్రొత్తపాలెం మోర్జంపాడు శివాలయాల్లో తెల్లవారుజామున నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేకంగా పూజలుచేసారు పరమశివుడు ప్రత్యేక అలంకరణల్లో భక్తులు దర్శణనముకు బారులు తీరారు పరమశివుడు కి మహిళలు దీపారాధన చేసారు అలయ అర్చక స్వామి స్వామివారికి మహాన్యాస పూర్వ క రుద్ర అభిషేకం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు బ్రహ్మశ్రీ జానపాటి సీతారామశర్మ మహాశివరాత్రి విశిష్టత గురించి భక్తులకు తెలియజేస్తూ చతుర్దశి తిధికి అధిపతి కేతువు మోక్షకారకుడైన కేతువు ఆధీనములో ఉండటం వల్ల ప్రతీ మాసంలో వచ్చే కృష్ణ పక్ష చతుర్దశి రోజు మహాశివరాత్రి జరుపుకోవటం శివారాధన వంటివి చేయడం వల్ల ఈశ్వరుణి యొక్క అనుగ్రహము చేత ఆరోగ్య సిద్ది కలిగి అనారోగ్య సమస్యలు తొలగుతాయి అన్ని భక్తులకు జానపాటి సీతారామశర్మ వివరించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు

## మృతుడు రమేష్ కుటుంబానికి 30 లక్షలు ఎక్స్ గ్రేషియా

### -అంగీకరించిన చెట్టినాడ్ యాజమాన్యం

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండల పరిధిలోని పెదగార్లపాడు చెట్టినాడ్ సిమెంట్ కర్మాగారం లో రెండు రోజుల క్రితం జరిగిన ప్రమాదం లో మృతి చెందిన దాచేపల్లి పట్టణానికి చెందిన దేరంగుల రమేష్ కుటుంబానికి చెట్టినాడ్ యాజమాన్యం రూ. 30 లక్షలు ఎక్స్ గ్రేషియా తో పాటు మట్టిఖర్చుల నిమిత్తం లక్షా రూపాయలు ఇవ్వటానికి అంగీకరించిందని స్థానిక నాయకులు తెలిపారు. శనివారం కర్మాగారం వద్ద మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు స్థానిక రాజకీయ నాయకులు ఆందోళన కు దిగిన నేపథ్యంలో దిగివచ్చిన యాజమాన్యం స్థానిక నాయకులతో చర్చలు జరిపారు. చర్చల్లో మృతుడు రమేష్ కుటుంబానికి 30 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇచ్చేందుకు అంగీకరించినట్లు స్థానిక నాయకులు మీడియా కు తెలిపారు.

## బూత్ స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేయాలి

### - రాష్ట్ర పరిశీలకుడు వెంకట కోటయ్య.



**మాచవరం, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో బూత్ స్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేసినప్పుడే పార్టీ బలోపేతమవుతుందని రాష్ట్ర పోలింగ్ బూత్ పరిశీలకుడు పూజల వెంకట కోటయ్య అన్నారు. మండలంలోని మొర్జంపాడు లో173వ బూ బూత్ ను పరిశీలించి స్థానిక టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, టీఎన్ఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు గడిపూడి శ్రీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు గుర్రం రామారావు,పార్టీ నాయకులు చందాల శివ, గడిపూడి సైదయ్య, గాడిపర్తి నరసింహారావు, నవులూరి నరసింహారావు, నెంబర్ కోటయ్య, నూకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బూర్ల



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలు పరమశివుని ఆశీస్సులతో సుఖశాంతులతో జీవించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి రామాంజనేయులు ఆకాంక్షించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం ఆయన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట టిడిపి సీనియర్ నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శివరాత్రి ఉత్సవాలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి మండలపరిధిలోని సంఘం జాగర్లమూడి రామాలయం వీధి వద్ద మహా శివరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పసుపులేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన బాల ప్రభ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. శివుడికి మొక్కులు తీర్చుకోవడం కోసం తమ బంధువులతో కలసి సంఘం జాగర్లమూడి రామాలయం నుంచి క్వారీ బాలకోటేశ్వరస్వామి శివాలయం వరకు గ్రామస్తులతో కలసి ఊరేగింపు నిర్వహించారు. అంతరం ఆలయం చుట్టూ ప్రదీక్షణలు చేసి స్వామికి పొంగళ్లు పొంగించారు. శివుడికి మొక్కులు తీర్చుకోవడం కోసం తమ బంధువులతో కలసి మూడవ ఏడాది క్వారీ బాలకోటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. తమ ప్రాంతంలో పంటలు బాగా పండాలని, అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కోడె గోపి, పి స్వాతి, ఎం అంజలి, మారిశెట్టి భాస్కర్, కె పద్మ, పి అంజమ్మ, పి నాగలక్ష్మి, చిన్నారులు పాల్గొన్నారు.

# పి -4 కార్యక్రమంలో పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధికి రూ.10 లక్షల విరాళం



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** తెనాలి పట్టణానికి చెందిన డా. వడ్లమూడి బాబు రాజేంద్ర ప్రసాద్, వడ్లమూడి గోపాలకృష్ణయ్య, వడ్లమూడి వెంకట లక్ష్మమ్మ ఫౌండేషన్, తెనాలి తరఫున జీరో పావర్టీ (పి- 4) కార్యక్రమం కింద పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 10 లక్షల విరాళాన్ని అందించారు. ఈ ఉదార విరాళం తెనాలి శాసనసభ నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి ఉపయోగపడనుంది. జీరో పావర్టీ (పి 4) కార్యక్రమ లక్ష్యాలకు అనుగుణంగా విద్యా రంగాన్ని బలోపేతం చేయడం, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం ఈ విరాళం ప్రధాన ఉద్దేశ్యం. రూ. 10 లక్షల చెక్కును గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాకు డా. వడ్లమూడి బాబు రాజేంద్ర ప్రసాద్ అధికారికంగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫౌండేషన్ చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, సమాజాభివృద్ధికి ఇది ఆదర్శప్రాయమైన ముందడుగు అని పేర్కొన్నారు. సమాజంలోని ఇతర దాతలు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ రెవిన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ కుమారి, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ జెట్టి సౌలరాజు, యంగ్ ప్రొఫెషనల్ ప్రతిపాటి సురేష్ పాల్గొన్నారు.

# విద్య, ఉపాధ్యాయ రంగానికి తీవ్ర నష్టం ఈ బడ్జెట్

### - విద్యారంగానికి కేటాయింపులు పెంచలేదు ఎస్ టి యు

**గుంటూరు మేజర్ న్యూస్ :** గత బడ్జెట్తో పోల్చితే విద్యారంగానికి కేటాయింపులు పెంచకపో వడం శోచనీయం అని గుంటూరు నగర వెస్ట్ ఎస్ టి యు అధ్యక్షులు మహి, ప్రధాన కార్యదర్శి శంకరులు అన్నారు. ప్రపంచంలో మేధాశక్తి ఎదుగుదలకు విద్యారంగయ్యయమే కారణమని అటును విద్యను ఆంధ్ర ప్రదేశ్ లో నిర్లక్ష్యం చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యా యులు గత 30 నెలలుగా పీఆర్సీ కోసం ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు ఈ బడ్జెట్ తీవ్ర నిరాశ కలిగించని ఆందోళన వ్యక్తం చేశారు. 12వ పీఆర్సీ కోసం ఆందోళనలు, ధర్నాల ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేసినప్పటికీ, ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దారుణం అని, విద్యారంగ వ్యతిరేక విధానాలతో పాటు ఉపాధ్యాయంగానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న ప్రభుత్వంపై ఉద్యమాల ఊతం ఇచ్చే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయని ఇటువంటి విధానాలు మార్చుకోకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలు, అదేవిధంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ నిర్ణయాలు ఉద్యోగులను విస్మరించిన ప్రభుత్వతీరుపై రాబోవు రోజుల్లో ఉద్య మానికి శ్రీకారం చుడతామని, ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని స్పష్టం చేశారు.



# ఘనంగా శివరాత్రి వేడుకలు





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని చింతలపూడి గ్రామాల మధ్య ఉన్న భానుమతి తోట వద్ద ఆదివారం శివరాత్రి .వేడుకలు ఘనంగా జరిగాయి .తోటలో ఉన్న శ్రీ మహా నాగలింగేశ్వర స్వామి, శివలింగ వృక్షం వద్ద పెద్ద ఎత్తున భక్తులు మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పొంగళ్లను సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. శివరాత్రి పండుగ దినం సందర్భంగా తోట శివనామ స్మరణం మారు మ్రో గగా చిన్నారులు పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు . తోట వద్దకు ప్రభలను అందంగా తీర్చిదిద్ది స్వామి వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు .ఉదయం సుప్రభాత సేవ, మంగళ తోరణం ,కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా మహిళలు భజనలు, భక్తి గీతాలు ఆలపించారు .సాయంత్రం భరతనాట్యము అన్న సంతర్పణ. నిర్వహించారు.



# కోటప్పకొండ భక్తుల వసతుల కోసం రూ. 10 లక్షల విరాళం

### - మంత్రి గొట్టిపాటి సమక్షంలో కలెక్టర్‌కు చెక్కు అందజేసిన క్వారి అసోసియేషన్

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** కోటప్పకొండ మహాశివరాత్రి తిరునాళ్లకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సంతమాగులూరు మండలం గురిజెపల్లికి చెందిన శ్రీ త్రికోటేశ్వర గ్రానైట్ క్వారి అసోసియేషన్ రూ. 10 లక్షల భారీ విరాళాన్ని అందజేసింది. ఆదివారం అసోసియేషన్ ప్రతినిధులు ఈ మేరకు చెక్కును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాకు అందజేశారు. దాతలను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో క్వారి అసోసియేషన్ వారు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి దాతృత్వం ఇతరులకు స్ఫూర్తిదాయకమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## – కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి సోమవారం 10:30 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంట వరకు గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మాతృభాషా వారోత్సవాలను పురస్కరించుకొని తెలుగులో తీర్పులు

**తెనాలి, మేజర్ న్యూస్ :** తీర్పులు ప్రజల మాతృభాషలో ఉంటేనే న్యాయస్థానాలని ఆశ్రయించే వారికి తాము ఎందుకు గెలిచామో, ఎందుకు ఓడిపోయామో అర్థమౌతుందని ప్రధాన పౌర న్యాయమూర్తి ఏకా పవన్ కుమార్ అభిప్రాయపడ్డారు. అందుకే సాధ్యమైనంత వరకూ న్యాయస్థాన తీర్పులు మాతృభాషలోనే యివ్వడం మంచిదనీ భారత ఉన్నత న్యాయస్థానం సూచించిన విధంగా తెనాలి ప్రధాన పౌర న్యాయమూర్తి (కనిష్ఠ విభాగం) ఏకా పవన్ కుమార్ తరచుగా యిస్తున్న తెలుగు తీర్పుల పరంపరలో భాగంగా ఈ నెల 21న రాబోయే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని, మన మాతృభాష అయిన తెలుగుమీద ప్రేమతో, మాతృభాషమీద మమకారముతో సోమవారం నుండి వరుసగా వారం రోజుల పాటు తీర్పులు తెలుగులోనే యివ్వబోతున్నట్లు వారి కార్యాలయ సిబ్బంది ఆదివారం తెలిపారు. ఇందులో భాగంగా తెనాలిలోని 2వ అదనపు పౌర న్యాయమూర్తి (కనిష్ఠ విభాగం) పల్లగాని రాజశేఖర్ కూడా తెలుగులో ఒక తీర్పు వెల్లడించడం తెలిసినదే. ఈ విధంగా తెలుగులో తీర్పులు రావడం చాలా ముదావహం అని కేవలం న్యాయం కోసం వచ్చే వారికే కాక, ప్రజలందరికీ కూడా న్యాయస్థాన తీర్పులు అర్థమయ్యేందుకు అవకాశం ఉంటుందని అనేక మంది అభిప్రాయపడుతున్నారు.

# సత్రశాలలో తోటకు సన్మానం



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ప్రముఖ శైవ క్షేత్రం సత్రశాల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థాన కాపు అన్నదాన సత్రం కమిటీ సభ్యులు దాచేపల్లి పట్టణం నారాయణపురానికి చెందిన సీనియర్ తెలుగు దేశం నాయకులు,కాపు సంఘం నేత తోట వెంకటేశ్వర్లు ను ఘనంగా సన్మానించారు.ఆదివారం మహా శివరాత్రి సందర్భంగా సత్రశాల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం లో పూజలు నిర్వహించిన సందర్భంగా దేవస్థానం లోని కాపు అన్నదాన సత్రం కమిటీ ఆధ్వర్యంలో తోట వెంకటేశ్వర్లు ను దుశ్శాలువ తో ఘనంగా నిర్వహించారు.ప్రముఖ పురాతన పుణ్యక్షేత్రం సత్రశాల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం లో మహా శివరాత్రి సందర్భంగా తిరునాళ్ళు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా పల్నాడు ప్రాంతంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అయా సామాజిక వర్గాలకు చెందిన ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన సత్రాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా కాపు అన్నదాన సత్రానికి ప్రతి ఏటా తోట వెంకటేశ్వర్లు విరాళం ఇవ్వడం తో పాటు విరాళాలు వసూలు చేసి ఇస్తు ఉంటాడు.ఈ నేపథ్యంలో తోట వెంకటేశ్వర్లు సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు తోట నాగేశ్వరరావు, కాపు అన్నదాన సత్రం నిర్వాహకులు అంబటి చలమయ్య, కాపు నాయకులు పమిడి వెంకట్రామయ్య, తెదేపా నాయకులు అనిశెట్టి రమేష్ తదితరులున్నారు.

# పొన్నూరులో ఇంటికి నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు





**పొన్నూరు, మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణం 27 వ వార్డు ఇటికంపాడు రోడ్డులో ఓ ఇంటికి గుర్తు తెలియని దుండగులు నిప్పు అంటించారని బంధువులు తెలిపారు.ఆదివారం తెల్లవారు జామున షుమారు 2 గంటల సమయంలో ఎండు గడ్డి కట్టెలు తెచ్చి ఇంటికి ఉన్న నాలుగు తలుపుల వద్ద పెట్రోలు పోసి తగల బెట్టారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడం వలన పెను ప్రమాదం తప్పింది.ఇంటి ఓనర్లు వైద్యం నిమిత్తం రెండు నెలలుగా హైదరాబాదు లో ఉండీ చికిత్స పొందుతున్నారు.ఇంటి ఓనర్ ఆర్మీ రిటైర్ ఉద్యోగి.మంటలు,పొగ వ్యాపిస్తున్నది గమనించి పైన అద్దె దారులు సమాచారాన్ని బంధువులకు అందించారు.దీంతో వారు వచ్చి మంటలను ఆర్పా రు.అప్పటికే ఇంట్లో సోఫా,టీవీ ఫ్రిజ్,ఫ్యాన్ లు ఏ సి మంటల్లో బుగ్గిపాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ వారు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు.పోలీసులు వచ్చి విచారణ చేపట్టారు.పూర్తి సమాచారం సేకరించి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.విషయం తెలుసుకున్న ఇంటి యజమానులు హైదరాబాదు నుండి పొన్నూరు కు బయలుదేరినట్లు సమాచారం.

# ఘనంగా నృత్యకళా భారతి 27వ వార్షికోత్సవ సంబరాలు




**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ నృత్యకళా భారతి ఆధ్వర్యంలో 27వ వార్షికోత్సవ సంబరాలు ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు నాట్య విజ్ఞాన్ ఎన్ బాలు, నాట్యాచారిని ఎన్ నవ్యశ్రీ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 76 మంది నర్తకీమణులచే కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ వై.వి.ఎస్ ప్రభాకర్, డాక్టర్ పద్మావతి దేవి చాగంటి జ్యోతిప్రజ్వలన చేయగా ముఖ్య అతిథులుగా రాయపాటి శైలజ , ఈస్ట్ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్, విశిష్ట అతిథులుగా చుక్కపల్లి రమేష్ , డాక్టర్ రాయపాటి మమత ఈ కార్యక్రమంలో పాల్గొని అందరిని అభినందించారు. సన్మాన గ్రహీత నాట్య శిఖామణి మట్టుపల్లి కాశియ్య ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కళాభిమానులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# నల్లపాడు శివాలయంలో ప్రత్యేక పూజలు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నగర శివారు నల్లపాడు శ్రీ అగస్తేశర స్వామి ఆలయంలో స్వామివారికి ఆదివారం ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయం ప్రధాన అర్చకులు ప్రసన్నాంజనేయ కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకారం ఏర్పాటు చేశారు. సౌత్ డిఎస్పి భానోదయ, నల్లపాడు స్టేషన్ సీఐ వంశీధర్ దంపతులతో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం ఈవో డి వెంకటేశ్వర్లు వారికి స్వామి వారి ప్రతిమ, ప్రసాదాలను అందజేశారు. భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు.

# బిలాల్ మస్జీద్ ను పరిశీలించిన డిఎన్ఆర్



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి పట్టణంలోని 110 సంవత్సరాల చరిత్ర కలిగిన బిలాల్ మస్జీద్ ( చిన్న మస్జీద్ ) పునః నిర్మాణం వైభవంగా పూర్తయింది. ఆదివారం ముస్లిం పెద్దలు ప్రారంభించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నరసరావుపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు( డి ఎన్ ఆర్ )మసీదును సందర్శించారు. అద్భుతంగా నిర్మించుకున్న ముస్లిం సంఘాలను, పెద్దలను, ఆయన అభినందించారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాదాల పంపిణీ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకొని స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు మొర్జంపాడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదాలను అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ సమస్త వారు భక్తులకు ఈ ప్రసాదాలను పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారని వాసవి క్లబ్ అధ్యక్షులు ఖండే లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు దేవస్థాన కమిటీ పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో బీసీలకు సముచిత కేటాయింపులు

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు**



**మంగళగిరి,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో బీసీలకు సముచిత స్థానం కల్పించిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం నవరత్నాల పేరిట ఏడాదికి రూ.52 వేల కోట్లు ఖర్చు చేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఒక్క బీసీల సంక్షేమానికే రూ.51,021 కోట్లు కేటాయించడం సంతోషకరమన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా జనాభా దామాషా మేరకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని అన్ని బీసీ సంఘాలు పోరాడుతూనే వున్నాయని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా 56 కుల కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందే తప్ప ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అన్ని బీసీ కులాల ఫైనాన్స్ కార్పొరేషన్లకు జనాభా దామాషా మేరకు నిధులు కేటాయించి, ఆ నిధులను ఆయా కులాల సంక్షేమానికే ఖర్చు చేయాలని కోరారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని, ధరల స్థిరీకరణ నిధిని మూడింతలు పెంచాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో బీసీలకు రావలసిన వాటా దక్కే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# చికెన్ ఉడికించుకొని తింటే బర్డ్ ఫ్లూ రాదు

## - డాక్టర్ అన్వేష్



**మాచవరం , మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టిస్తున్న బర్డ్ ఫ్లూ వైరస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అన్వేష్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ చికెన్ ఉడికించుకొని తినటం వల్ల ఎటువంటి ఇబ్బందులు లేవని చికెన్ ఫ్రై బొగ్గులపై కాల్చిన చికెన్ మరియు పచ్చి చికెన్ తినడం వల్లే ఈ వైరస్ లు సోకుతాయన్నారు ఈ వైరస్ అనారోగ్యకరమైన చనిపోయిన కోళ్ళనుండే వస్తుందని బర్డ్ ఫ్లూ వచ్చిన సమయంలో కోళ్ల ఫారం యజమానుదారులు తప్పనిసరిగా మాస్కులు గ్లౌజులు అన్నారు కోళ్లు అకస్మాత్తుగా మరణిస్తుంటే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు పక్షులతో సంపర్కం తర్వాత జ్వరం దగ్గు శ్వాస ఇబ్బంది ఉంటే వెంటనే వైద్యులకు చూపించాలన్నారు చికెన్ కోడిగుడ్లు బాగా ఉడికించుకొని తినాలన్నారు అలాగే ఈ సీజన్లో వైరల్ ఫీవర్స్ ఎక్కువగా వస్తాయి జాగ్రత్తలు వహించాలని డాక్టర్ అన్వేష్ సూచించారు. జ్వరం దగ్గు గొంతు నొప్పి శరీరం వల్లు నొప్పులు శ్వాస తీసుకోవడం ఇబ్బంది అయితే కళ్ళు ఎర్రబారటం విరోచనాలు కావటం ఈ బర్డ్స్ లు సోకినవారికి వచ్చే లక్షణాలు అన్నారు.

## రజక వృత్తి చెరువు ఆక్రమణ తొలగించాలి
## ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం విజ్ఞప్తి



**తాడేపల్లి, మేజర్ న్యూస్:** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని గ్రామంలో 1984లో గుంటూరు జిల్లా కలెక్టర్ ద్వారా రజక వృత్తి నిర్వహణకు కేటాయించిన వృత్తి చెరువు ఆక్రమణలు తొలగించి ,ఆ స్థలం రజక వృత్తిదారుల సమిష్టి ప్రయోజనాలకు రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు కేటాయిస్తూ అనుమతి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం చినకాకాని గ్రామంలోని రజక వృత్తిదారుల సమావేశం కాజా శివ శంకర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భాస్కరయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 343 ప్రకారం రజక వృత్తి నిర్వహణకు చెరువు స్థలము ఆనాటి జిల్లా కలెక్టర్ ఐ. నరసింహారావు ద్వారా కేటాయించడం జరిగిందని, తదనంతరం చెరువు ప్రస్తుతం వృత్తి నిర్వాహకు ఉపయోగించనీ కారణంగా గ్రామంలోని అగ్రవర్ణాలకు చెందిన వారు ఆ స్థలమును ఆక్రమించారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ జీవో అనుసరించి రజక వృత్తి చెరువులపై రజకులకే పూర్తి హక్కు కల్పించాలని, ఉన్న నిబంధనలను తూచా అమలు జరిపే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈనెల 20వ తేదీ తాడేపల్లి మెయిన్ రోడ్ లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగు మహా ధర్నాలో రజక వృత్తిదారులందరూ పాల్గొని రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వా దృష్టికి తీసుకు వెళ్లే విధంగా సహకరించాలని కోరారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుబ్బారావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా రజక వృత్తి నిర్వహణ చెరువు స్థలాలు అగ్రవర్ణ పెత్తనం దారులు ఆక్రమించడం, ప్రభుత్వం వివిధ అవసరాలకు మార్పు చేయడం వల్ల రజక వృత్తి నిర్వహణకు ఆటంకాలు ఏర్పడడం వలన వృత్తిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రజక వృత్తిదారులపై అగ్రవర్ణ పెత్తందారులు దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వెనుకబడిన తరగతులపై జరుగుతున్న సామాజిక దాడులను నివారించుటకు రజకులకు సామాజిక రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని కోరారు. తాడేపల్లిలో జరుగు మహా ధర్నాలో రజక వృత్తిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాజా సురేష్, కాజా సాంబశివరావు, కాజా ఏసుబాబు, పూర్ణ చంద్ర రావు, శంకర్రావు, లక్ష్మీనారాయణ, కరుణ, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సి.యం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఉండవల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సోమవారం ఉన్న దృష్ట్యా, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండవల్లి పర్యటనకు ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

## -ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**పెదకాకాని మేజర్ న్యూస్:** ప్రపంచానికే ఆధ్యాత్మిక కేంద్రంగా ఆంధ్రప్రదేశు ్ర తీర్చిదిద్దాలనేదే తన లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఏర్పాటు చేసిన ఓ ప్రైవేట్ ఛానల్ శివోహం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో పరమేశ్వరుని దర్శనార్థం ప్రతి ఒక్కరు విచ్చేయటం శుభ పరిణామం అని పేర్కొన్నారు భారతదేశంలో ఆంధ్రప్రదేశ్లో ఆధ్యాత్మిక భావనలు ప్రజల్లో పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్లో పలు దేవాలయాలు ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతున్నాయని ఇది చాలా సంతోషకరమని పేర్కొన్నారు భారతీయ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని భారతీయులంటే సనాతన ధర్మానికి వారసులమని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పలువురు ఆధ్యాత్మిక గురువులు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు ప్రభుత్వపరంగా దేవాదాయ శాఖకు పునర్ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నామని అన్ని దేవాలయాల్లో దీపారాధనలు నైవేద్యం సమకూరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ధూప దీప నైవేద్యం కోసం ప్రత్యేక పథకాన్ని ఏర్పాటు చేసి అమలు చేస్తున్న ఘనత మా ప్రభుత్వాన్ని దేనిని పేర్కొన్నారు ఆడపడుచు ల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణాన్ని ఏర్పాటు చేయడంతో ఆడపడుచులు రాష్ట్ర నలుమూలలో ఉన్న దేవాలయాలన్నీ సందర్శించి తమ ఆధ్యాత్మిక భావనలు ప్రకటించుకుంటున్నారని భక్తుల మనోభావాలు గౌరవించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు



# ఉచిత విద్యలో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ

- ఈనెల 20 నుండి మార్చి 10 వరకు ఆన్లైన్ దరఖాస్తుల నమోదు ఒకటో తరగతి లో ప్రవేశం నిబంధన సడలించాలి
- ప్రతి తరగతిలో ప్రవేశాలకు అనుమతించాలి
- ఆర్టిఈ చట్ట సవరణతో పేదలకు మేలు.

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉంది ఆర్టీఈ చట్టం పరిస్థితి. ఒకటవ తరగతి లోనే ప్రవేశాలు అనే నిబంధన ఉండటం వల్ల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం నిర్వీర్యమైంది. లక్షల్లో అప్లికేషన్లో నమోదు అవుతున్న ఒకటవ తరగతి నిబంధన ఉండటం వల్ల 20శాతం మంది విద్యార్థులు కూడా ప్రైవేటు స్కూళ్లల్లో చేరలేకపోతున్నారు. ఇది ఇలా ఉంటే కేటాయించిన సీట్లు కూడా భర్తీ కాని కారణంగా ఏపీ లో సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు అదనపు నోటిఫికేషన్ శనివారం జారీ చేశారు. దీని ప్రకారం ఈ నెల 20 నుండి మార్చి 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. దరఖాస్తులను పరిశీలించి మొదటి విడత మార్చి 25న, రెండో విడత ఏప్రిల్ 12న లాటరీ ద్వారా ఫలితాలను ప్రకటిస్తారు. బలహీన, వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచిత, నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 (ఆర్టిఈ) రూపొందింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరం కోసం ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూళ్లలో 25శాతం సీట్లను రిజర్వ్ చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సీట్ల కేటాయింపు ఆన్‌లైన్ లాటరీ విధానం ద్వారా జరుగుతుంది. అయితే ఈ విధానం పారదర్శక లోపం గా ఉందని ప్రజాభిప్రాయం. లాటరీలో ఎంపిక కాని విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి అనే ప్రశ్న తలెత్తుతుంది. 1వ తరగతిలోనే దరఖాస్తు చేయాలనే నిబంధన సరికాదని, ఈ నిబంధన లోపభూయిష్టంగా ఉందని మెజారిటీ అభిప్రాయం ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లా (గుంటూరు, పల్నాడు) స్థానిక గణాంకాలు తల్లిదండ్రుల ఆవేదన మరియు విధానపరమైన లోపాలతో ఈ అంశాలను విశ్లేషిస్తుంది. ఆర్టీఈ చట్టం సెక్షన్ 12(1)(సి) ప్రకారం, ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూళ్లు 1వ తరగతిలో 25శాతం సీట్లను ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు, ఎస్ సీ, ఎస్ టి, ఓబీసీ, మరియు ఇతర బలహీన వర్గాలకు ఉచితంగా కేటాయించాలి. ఆంధ్రప్రదేశ్‌లో 2026-27 అనాథలు, హెచ్ఐవీ బాధితుల పిల్లలు, దివ్యాంగులకు 5శాతం. ఎస్ సీ, ఎస్ టి, ఓబీసీ, మైనారిటీలకు 10శాతం, ఆర్థికంగా వెనుకబడిన ఇతర వర్గాలకు ( ఈడబ్ల్యూఎస్ ) 10శాతం రిజర్వేషన్లుగా కేటాయించారు. కానీ ప్రతి సంవత్సరం సీట్లు భర్తీ కావడం లేదు.

## దరఖాస్తులు లక్షల్లో సీట్లు వేలల్లో

2023-24 విద్యా సంవత్సరంలో ఏపీ లో విద్యాహక్కు చట్టం కింద 1.2 లక్షల దరఖాస్తులు వచ్చాయి, కానీ 55,000 సీట్లు మాత్రమే కేటాయించబడ్డాయి. 2024-25లో రాష్ట్రవ్యాప్తంగా 45,000 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారు, కానీ వీరిలో 12శాతం మంది ఫీజు చెల్లించాల్సి వచ్చింది. 2013-14లో రాష్ట్రంలో కేవలం 5శాతం సీట్లు మాత్రమే విద్యాహక్కు చట్టం కింద భర్తీ అయ్యాయి, ఇది రాజస్థాన్ (64.9శాతం) వంటి రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ.

## ఉమ్మడి గుంటూరులో



ఉమ్మడి గుంటూరు జిల్లా (గుంటూరు, పల్నాడు)లో ఆర్టీఈ అమలు రాష్ట్ర సగటుతో పోలిస్తే కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ, సమస్యలు లేకపోలేదు. 2024-25లో గుంటూరు జిల్లాలో 12,500 దరఖాస్తులు వచ్చాయి, కానీ 5,200 సీట్లు మాత్రమే కేటాయించబడ్డాయి. పల్నాడు జిల్లాలో 8,000 దరఖాస్తులకు 3,000 సీట్లు కేటాయించబడ్డాయి. గుంటూరు జిల్లాలో 320 ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూళ్లు, పల్నాడులో 180 స్కూళ్లు ఈ చట్టం కింద నమోదు చేయబడ్డాయి, కానీ 15శాతం స్కూళ్లు మాత్రమే పూర్తి స్థాయిలో 25శాతం సీట్లను కేటాయించాయి. 2024-25లో గుంటూరులో 300 మంది తల్లిదండ్రులు లాటరీ అవకతవకలు, ఫీజు వసూళ్లపై జిల్లా విద్యాశాఖకు ఫిర్యాదు చేశారు. పల్నాడులో 150 ఫిర్యాదులు నమోదయ్యాయి, వీటిలో 60శాతం ఫీజు సంబంధిత సమస్యలు ఉన్నాయి. గత సంవత్సరం(2025-26) ఇదే పరిస్థితి నెలకొంది.

## 1వ తరగతి నిబంధన సడలించాలి

ఈ చట్టం ప్రకారం విద్యార్థులు 1వ తరగతిలోనే దరఖాస్తు చేయాలనే నిబంధన పలు సమస్యలను సృష్టిస్తోంది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అనేక కుటుంబాలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ చట్టం గురించి 1వ తరగతి సమయంలో తెలుసుకోలేరు. ఫలితంగా 3వ లేదా 4వ తరగతిలో అవకాశం కోసం దరఖాస్తు చేయలేక పోతున్నారు.2024-25లో గుంటూరు జిల్లాలో 25శాతం దరఖాస్తులు, పల్నాడులో 20శాతం దరఖాస్తులు 1వ తరగతి తప్ప ఇతర తరగతులకు వచ్చి(ఈ స్టోరీ రాస్తున్నది సీనియర్ జర్నలిస్ట్, కె. కిరణ్ కుమార్)తిరస్కరించబడ్డాయి. గుంటూరులోని 50 స్కూళ్లలో 2వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఖాళీ సీట్లు ఉన్నప్పటికీ చట్టం నిబంధన వల్ల ఈ సీట్లను బలహీన వర్గాల విద్యార్థులకు కేటాయించలేకపోతున్నారు.

## విద్యా సమానత్వం

1వ తరగతి నిబంధన వల్ల అర్హులైన అనేక మంది విద్యార్థులు అవకాశాలను కోల్పోతున్నారు, ఇది చట్టం యొక్క సమానత్వ లక్ష్యానికి విరుద్ధం. చట్టాన్ని సవరించి 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రతి తరగతికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. .ఇది గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఎక్కువ మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

## లాటరీ విధానం పై సందేహాలు

లాటరీ విధానం ఆన్‌లైన్‌లో పారదర్శకంగా నిర్వహించబడుతుందని ప్రభుత్వం చెప్పినప్పటికీ, సమస్యలు కొనసాగుతున్నాయి. 2024-25, 2025-26లలో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు స్కూళ్లు రీయింబర్స్‌మెంట్ జాప్యం కారణంగా విద్యాహక్కు చట్టం ద్వారా ఎంపికైన విద్యార్థుల నుంచి రూ.25,000-రూ.30,000 ఫీజులు వసూలు చేశాయనే విమర్శలు వచ్చాయి. గుంటూరులో 20 స్కూళ్లు, పల్నాడులో 12 స్కూళ్లు ఈ విధంగా ఫీజు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయని ప్రచారం ఉంది. ఆన్‌లైన్ విధానం అమలవుతున్నప్పటికీ ఆడిట్ ప్రక్రియలు స్పష్టంగా లేవు. 2025-26 కోసం కొత్త కమిటీ ఏర్పాటైనప్పటికీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం చెల్లింపు విధానంపై స్పష్టత లేదు. లాటరీలో సీటు దక్కని విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.2026-27లో ఇదే పరిస్థితి కొనసాగుతుందా అనే సందేహం వ్యక్తం అవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 2024-25లో 1.2 లక్షల దరఖాస్తులకు 55,000 సీట్లు మాత్రమే కేటాయించబడ్డాయి, అంటే సగం మంది విద్యార్థులు అవకాశం కోల్పోయారు.గుంటూరు జిల్లాలో 7,300 మంది విద్యార్థులు లాటరీలో ఎంపిక కాలేదు, వీరు ప్రభుత్వ స్కూళ్లలో చేరవలసి వచ్చింది. పల్నాడులో 5,000 మంది విద్యార్థులు ఎంపిక కాక, ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో తల్లిదండ్రులు నిరాశకు గురయ్యారు. విద్యాహక్కు చట్టం పల్నాడు జిల్లాల్లో బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే గొప్ప అవకాశం. అయితే 1వ తరగతి నిబంధన, ఫీజు రీయింబర్స్‌మెంట్ జాప్యం, లాటరీ అస్పష్టత, మరియు ఎంపిక కాని విద్యార్థులకు ప్రత్యామ్నాయ లేమి ఈ లక్ష్యాలను సవాలు చేస్తున్నాయి. 1వ తరగతి నిబంధన సవరణ, పారదర్శక లాటరీ, మరియు సకాలంలో రీయింబర్స్‌మెంట్ ద్వారా చట్టం యొక్క స్ఫూర్తిని సాకారం చేసే అవకాశం ఉంది . ప్రభుత్వం, స్కూళ్లు, సమాజం కలిసి పనిచేస్తేనే ఈ చట్టం సామాజిక న్యాయాన్ని సాధించగలుగుతుంది.

# పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉచిత చల్లటి మజ్జిగ పంపిణీ



**మాచవరం , మేజర్ న్యూస్ :** మాచవరం మండలం పంచాయతీరాజ్ శాఖ వారి ఆధ్వర్యంలో మొర్జంపాడు సమీపంలోని బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో విష్ణు చిరంజీవి, డిప్యూటీ డిప్యూటీ ఎంపీడీవో వై పి ఎ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు .భక్తులు వేలాదిగా పాల్గొన్నారు అని అందరికీ అందుబాటులో ఈ మజ్జిగన పంపిణీ గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేశామన్నారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఈ మజ్జిగను తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సూపరెంటెంట్ ప్రసాద్ ,లక్ష్మయ్య కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116